# షిరిడి సాయి మందిరం ప్రథమ వార్షికోత్సవ ఆహ్వానం



నెల్లూరు జిల్లా కోవూరు పట్టణం ఆర్టీసి జంక్షన్ (బైపాస్ రోడ్డు) వద్ద నిర్మించబడిన షిరిడి సాయి మందిరంలో విగ్రహ ప్రతిష్ఠగావించబడి, తే13-3-2004దిన ప్రథమ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా షిరిడి సాయినాథుని మందిరంలో స్మార్త ఆగమ పండితులు శ్రీ కాండూరు రామసుబ్రహ్మణ్య శర్మ గారి (రాజమండ్రి) ఆధ్వర్యంలో ఉ॥ 6.30 నుండి రాత్రి 9గం॥ వరకు ప్రత్యేక పూజలు నిర్వహించబడును.



## ధ్యానమందిరం

తే13-3-2004 సాయంకాలం 7గం॥లకు నూతనంగా నిర్మించబడిన ధ్యానమందిరం

**శ్రీ ఎం.రవిచంద్రారెడ్డి, శ్రీమతి జ్యోతి** దంపతుల చేత ప్రారంభించబడును.

సాయి భక్తులెల్లరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి సాయినాథుని కృపకు పాత్రులగుదురని కోరుచున్నాము.

ఈ శుభ సందర్భంగా మాకు నిర్మాణ సమయం నుండి విగ్రహ ప్రతిష్ఠ వరకు అనేక విధములుగా సహకరించిన వారందరికీ, నిత్యశాశ్వత పూజ ఉభయకర్తలకు, విజయదశమి, గురుపూర్ణిమ, శ్రీరామనవమి మొదలగు పండుగలను విజయవంతంగా నిర్వహించుటకు సహకరించిన ఉభయకర్తలకు, ప్రతినిత్యం మందిరంలో జరుగు కార్యక్రమములలో తమ అమూల్య సేవలందించిన సాయి సేవాదళ్ కార్యకర్తలకు మా కృతజ్ఞతలు.

ఈ శుభసందర్భంగా మాకు తమ అమూల్య సహకారాన్ని అందించిన ఈ క్రింది సాయిభక్తులందరికీ మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుట మా విధిగా భావిస్తున్నాము.

మా శ్రేయోభిలాషి, కవి, పండితులు, సాహిత్య పరిశోధకులు, కసిరెడ్డి సాహితీ సేవా ట్రస్టు అధ్యక్షులు డా॥ **కసిరెడ్డి వెంకటపతి రెడ్డి**, వారి ధర్మపత్ని **శ్రీమతి కె.వి. సుబ్బలక్ష్మమ్మ** గార్లకు వారి కుమారులు **కె.వి.సురేంద్రనాథ్‌రెడ్డి** గార్కి, మరియు ప్రతిష్ఠ సమయంలో విచ్చేసి సాయినాథుని దర్శించి, మమ్మల్ని అభినందించిన **శ్రీ కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి**, ఐపిఎస్., (సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, నెల్లూరు.) మరియు **శ్రీమతి గీతికా రాజేంద్రనాథ్‌రెడ్డి** గారికి మా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

### మరియు

శ్రీ ఎం.రవిచంద్రారెడ్డి, బ్లూ పార్క్ ఆక్వా, నెల్లూరు
శ్రీమతి పి. సుజాత మరియు పి.గోపాలరెడ్డి
**C.M.D. A.P. Transco**, వరంగల్
శ్రీ దేగపూడి వెంకురెడ్డి, కోవూరు
కె.సీత, W/o సుందరరామిరెడ్డి, **Retd. Addl. SP, Hyderabad**
అల్లారెడ్డి రాంనరేష్‌రెడ్డి, రాక్ రిఫ్లక్షన్ గ్రానైట్ ఫ్యాక్టరీ, ఒంగోలు
శ్రీ ఎం.సుధాకరరెడ్డి, గోల్డెన్ ఫీడ్, కోవూరు
శ్రీమతి చిన్నపురెడ్డి శివలీల, W/o లేట్ రాధాక్రిష్ణారెడ్డి, విజయవాడ
శ్రీమతి చల్లా పరమేశ్వరి, W/o సి.ఎన్.రెడ్డి, హైదరాబాద్
**M/s. L.S. Reddy Associates, Chennai.**
శ్రీ డా॥ దేగపూడి రామచంద్రారెడ్డి, శ్రీ దివ్యసాయి కన్‌స్ట్రక్షన్స్, బెంగుళూరు
శ్రీమతి బి.గిరిజ, W/o శివకుమార్‌రెడ్డి, గౌతమీ విద్యా సంస్థలు, హైదరాబాద్
శ్రీమతి పి.వసుంధరాదేవి, M/s. వసుంధరా శారీస్, మధురానగర్, హైదరాబాద్
శ్రీమతి ఎ.నాయినీరెడ్డి, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్,
శ్రీ ఎం. మల్లిఖార్జునరెడ్డి, హైదరాబాద్
శ్రీమతి గునుపాటి స్వర్ణ, W/o సుధాకర్‌రెడ్డి, హైదరాబాద్,
శ్రీ మేడా పద్మనాభరెడ్డి, జూబిలీ హిల్స్, హైదరాబాద్
శ్రీ తిక్కవరపు జనార్ధనరెడ్డి, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్
శ్రీమతి జి.అనసూయ, W/o జి.వి.సుబ్బారెడ్డి, ఎ.సి.ఎఫ్., హైదరాబాద్
శ్రీ కాటంరెడ్డి నాగేష్‌రెడ్డి, హైదరాబాద్
శ్రీమతి కాల్లి లలిత, W/o వెంకటేశ్వరరెడ్డి, విరువూరు
శ్రీమతి పూండ్ల అమృత, W/o బలరామిరెడ్డి, విడవలూరు,
శ్రీమతి పర్వతరెడ్డి రజనీ, W/o శ్రీధర్‌రెడ్డి, కోవూరు
శ్రీ అత్తిపల్లి రమణారెడ్డి, గట్టు హనుమంతరావు, కోవూరు
శ్రీ గునుపాటి శేషాద్రిరెడ్డి, మానేగుంటపాడు
శ్రీ కాటంరెడ్డి కృష్ణారెడ్డి, కోవూరు
శ్రీ అల్లారెడ్డి రామ్‌నరేష్‌రెడ్డి, కోవూరు
శ్రీ జక్కల రాధాకృష్ణమూర్తి (వాస్తుబాబు), కోవూరు

### గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు

**ప్రథమ వార్షికోత్సవ వేడుకలు:**

* రాత్రి 7.30 గం॥లకు పూలంగి సేవ మరియు పల్లకి సేవ.
* రాత్రి 8.30 గం॥లకు **శ్రీ ఎన్.వి.సోమయాజులు** గారు (షిరిడి సాయి ప్రచార పరిషత్, అధ్యక్షులు) రావులపాలెం, తూర్పుగోదావరి జిల్లా - పాటలతో కూడిన సత్సంగం చేయుదురు.
* రాత్రి 9.30 గం॥లకు కళాంజలి డాన్స్‌ట్రూప్ వారిచే డాన్స్ ప్రోగ్రాం.
* 14తేది ఉదయం 11.00గం॥లకు అన్నదాన కార్యక్రమం.



**షిరిడి సాయి మందిరం - కోవూరు**

-:: నిర్మాణం మరియు నిర్వహణ ::-

**పచ్చిపాల శంకరరెడ్డి సాయి సేవా ట్రస్ట్**

**శ్రీమతి పచ్చిపాల సుజాత**

శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్. ఫోన్: 23744799

Managing Trustee:

**Shirdi Sai Mandiram,**
**Kovur, Nellore Dt.**



## జిల్లా వార్తలు

# ఎయిడ్స్ కోరల్లో బుచ్చి

బుచ్చిరెడ్డిపాళెంలో ఎయిడ్స్ భూతం తన పరిధిని విస్తరిస్తూండటంతో ప్రజలలో ఆందోళన పెరిగింది. మండలంలో ఇప్పటికే రెడ్డిపాళెంలో ఒకరు, జెండా దిబ్బలో 5మంది, బుచ్చిటౌన్‌లో 8మంది ఎయిడ్స్‌తో మరణించారు. ఈ

## ఇప్పటికే 14మంది ప్రాణాలు విడిచారు

వ్యాధి సోకినవారు మండలంలో ప్రస్తుతానికి దాదాపు 500 మంది పైనే వున్నారు. గతంలో బుచ్చి పరిసర ప్రాంతాలలో వ్యభిచారం చాటు మాటుగా జరిగేది. ప్రస్తుతం హౌస్‌తోట, జెండా దిబ్బ, జొన్నవాడ, రాఘవరెడ్డినగర్‌లతో పాటూ బుచ్చి పట్టణంలోని మూడు హోటళ్లలో పబ్లిక్‌గా వ్యభిచారం జరుగుతున్నది. అయినా ఎవరూ దీనిని పట్టించుకోవటం లేదు. ఈ మధ్య ఎస్‌ఐకు తమ ప్రాంతంలో వ్యభిచారం జరుగుతుందని ప్రజలు ఫోను చేసి చెప్పగా, కొంత మందిని అరెస్ట్ చేసి ఎర్రగా బుర్రగా ఉన్న వాళ్లను వదిలేశారు. అలా ఎందుకు చేశారో పోలీసులకే తెలియాలి. విచ్చలవిడి శృంగారం వల్ల ఎయిడ్స్ వస్తుందని తెలిసినా యువతీ, యువకులు క్షణికావేశం కోసం జీవితాలను బలి చేసుకొంటున్నారని వైద్యులు అంటున్నారు. జిల్లా ఎయిడ్స్ కంట్రోలు సొసైటి కూడా బుచ్చిలో ఎయిడ్స్ నిరోధానికి తీసుకున్న చర్యలు నామ మాత్రం. మరీ పట్టణంలో

తరువాయి 12వపేజీలో



అల్లూరులో మహబూబ్ మెమోరియల్ ట్రస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిఆర్వో భాస్కర్, ఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డి, జమీన్‌రైతు అసిస్టెంట్ మేనేజింగ్ ఎడిటర్ యామినీ చంద్ర, నెల్లూరు టౌన్ సిఐ నజీర్, ట్రస్ట్ స్థాపకుడు అల్లూరు రహీం, సిహెచ్. శ్రీనివాసులు తదితరులు.

# గతికిన లంచం కక్కాడు

స్వాహా అయిన జొన్నవాడ కామాక్షి తాయికి చెందిన 30వేల రూపాయలు ఎట్టకేలకు అమ్మ దగ్గరకు చేరాయి.

## కామాక్షమ్మ బుద్ధి మార్చినట్లుంది

అమ్మవారికి 30వేలు ఒక దాత బహూకరించగా వాటిని ఆలయ సూపరింటెండెంట్ స్వాహా చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయమై జమీన్‌రైతులో 'జొన్నవాడలో ఊరుతున్న అవినీతి ఊట' అనే శీర్షికతో వార్త వచ్చింది. ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ జోక్యంతో స్వాహా చేసిన 30 వేలను సూపరింటెండెంట్ ద్వారా తిరిగి కట్టించారు. సూపరింటెండెంట్ ప్రసాద్‌ను అధికార్లు ఎన్నిసార్లు మందలించినా అతని ప్రవర్తన మారడం లేదు. అమ్మా కామాక్షితాయి... ఇకనైనా ప్రసాద్‌కు మంచి బుద్ధి నివ్వుతల్లి.

# సైకిల్ నాదే! గెలుపు నాదే!!

రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు అభ్యర్థిత్వం తనకే రానున్నదని బొల్లినేని కృష్ణయ్య నాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన డాక్టర్ బి.సుందరరామిరెడ్డితో రహస్యమంతనాలు జరిపారు. ఈ విషయమై ఆయన్ను ప్రశ్నించగా కేవలం తమ మధ్యనున్న స్నేహబంధం వల్లనే తాను వచ్చినట్లు, ఇందులో రాజకీయం ఏమీ లేదని తెలిపారు. దేవుని దయ వల్ల మా మధ్య పోటీ వుండక పోవచ్చునని ఆయన వాఖ్యానించారు. తెలుగుదేశం అభ్యర్థిగా బొల్లినేని పేరు వినిపిస్తుండటంతో పలువురు కొమ్మి లక్ష్మయ్య నాయుడు పీఠ విరగడ కాబోతున్నదని ఆనందిస్తున్నారు. ఒక వేళ లక్ష్మయ్యకు కాంగ్రెస్ అభ్యర్థిత్వం వస్తే సుందరరామిరెడ్డి కూడా కృష్ణయ్యకే సహకారం

## బొల్లినేని ధీమా

అందిస్తారనే ప్రచారం జరుగుతున్నది. మొత్తం మీద ఆత్మకూరు రాజకీయాలు గందరగోళంగా తయారయ్యాయి.

## వీరంగం సృష్టించిన ఆర్ఐ

డీలర్లను కొట్టి, తోటి వుద్యోగులను దూషించి, వీరంగం సృష్టించిన రెవిన్యూ ఇన్స్‌పెక్టర్‌ను కలెక్టర్ కార్యాలయానికి సరెండర్ చేసిన వైనం కావలిలో చర్చనీయాంశమయ్యింది. కావలి ఎమ్మార్వో కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్‌పెక్టర్‌గా పని చేస్తున్న వెంకటేశ్వర్లురెడ్డి ఈ మధ్య మద్యానికి బానిసయ్యారు. ఇటీవల కావలిలోని ఒంగోలు బస్టాండ్ సమీపంలో వున్న రేషన్ షాపు డీలర్ వద్దకు వెళ్లి డబ్బులు ఇవ్వమని దౌర్జన్యం చేసి కొట్టారు. ఆర్టీసి బస్టాండ్ సమీపంలోని కిరోసిన్ డీలర్‌పై విరుచుకపడ్డారు. రెవిన్యూ కార్యాలయ సిబ్బందిని దూషించి అడ్డు వచ్చిన వారందరినీ కొట్టడంతో భరించలేని అధికారులు ఆయనను కలెక్టరేట్‌కు సరెండర్ చేశారు.

తరువాయి 7వపేజీలో




# జమీన్‌రైతు

తెలుగు వార పత్రిక

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 2327354

**ఒక చందాతో రెండు లాభాలు!**

- ఏడాది పాటు పత్రికా పఠనం
- "పిక్నిక్" లంచ్ బాక్స్ బహుమానం

**కేవలం రూ.150లు**

జమీన్‌రైతు సంవత్సర చందాగా చెల్లించిన వారికి ఈ నూతన సంవత్సర కానుక సమర్పిస్తున్నాము!

(1-12-2003 నుండి 31-3-2004 వరకు మాత్రమే)

చందా చెల్లించిన వెంటనే రశీదు తోపాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.



జమీన్‌రైతు

ఆదాల అలకతో తెలుగుదేశంలో భూకంపం

నిజాలకు వార్తా ప్రతిబింబం

నిర్భీతికి సజీవ సంకేతం!


# జీతం కంటే గీతం ఎక్కువ

ఆత్మకూరు ప్రభుత్వాస్పత్రి డాక్టర్‌కు అవినీతి జబ్బు సోకింది. ప్రతి చిన్న పనికి లంచమడుగుతున్నారు. ఆరోగ్యం బాగోలేక ఆస్పత్రిలో చేరే వుద్యోగులకు సిక్ సర్టిఫికేట్ ఇవ్వను కూడా డబ్బులడుగుతున్నారు. వాస్తవానికి వుద్యోగులకు ఉచితంగా సర్టిఫికేట్లు ఇవ్వవలసినా, ఈ డాక్టర్ వీరిని జలగవలె పీల్చి డబ్బు లాగుతున్నాడు. ఇంటిలో సొంత ప్రాక్టీసు నడుపుతున్న ఈ డాక్టర్, ప్రభుత్వ వైద్యశాలకు వచ్చేవారిని తన ఇంట్లో పరికరాలు వున్నాయని ఇంటికి పిలిపించి వైద్యం పేరుతో భారీగా ఫీజులు గుంజుతున్నాడు. కొంత మంది మందులషాపు యజమానులతో కుమ్మక్కై, కమీషన్లకు ఆశపడి వారి వద్దనే తను వ్రాసిన మందులు దొరుకుతాయని, ఇతరుల వద్ద తెచ్చేవి మంచివి కావని, రోగులతో వాపసు ఇప్పించేస్తున్నాడు. ఈయనను ఇలాగే వదిలేస్తే "వైద్యో నారాయణో హరిః" అన్న పదానికి అర్థం లేకుండా పోతుంది.

## ఆత్మకూరు డాక్టర్ అవినీతి భాగోతం

## అల్లూరులో మహబూబ్ ట్రస్ట్ ప్రారంభం

ఇటీవల దివంగతుడైన తన తండ్రి పేరిట మహబూబ్ మెమోరియల్ ట్రస్ట్‌ను జమీన్‌రైతు సహాయ సంపాదకుడు అల్లూరు రహీం ఏర్పాటు చేశారు. ఈ ట్రస్ట్‌ను మొహరం పండుగను పురస్కరించుకొని 1తేది అల్లూరు మసీదు సెంటర్‌లో ఎస్పీ కె.రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. మొహరం పండుగ సర్వమత సమైక్యతను చాటుతుంది. మత సమైక్యతకు నెల్లూరు జిల్లా ప్రతీకన్నారు. రహీం తన తండ్రిపై చూపుతున్న గౌరవం, ప్రేమ అందరికీ ఆదర్శనీయమన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి భాస్కర్ మాట్లాడుతూ ఈ కాలంలో తల్లి తండ్రుల గూర్చి పట్టించుకొనేవారు లేరని. పెళ్లి అవడంతోనే ఎలా వేరుపడాలని ఆలోచిస్తున్నారన్నారు. రహీం అలా కాక తనను పెంచిన వారి పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేయడం తనను కదలించి వేసిందన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు

తరువాయి 12వపేజీలో

